# రూ.3 వేల కోట్లతో ఖమ్మాన్ని అభివృద్ధి చేశా

**వచ్చే ఎన్నికల్లో అధిక మెజార్టీ ఇచ్చి తోడ్పాటు అందించండి**

**ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ప్రజలు సీఎం కేసీఆర్‌నే నమ్ముకున్నారు: ఎంపీ వద్దిరాజు**

ఖమ్మం, అక్టోబర్ 6: దాదాపు రూ.3 వేల కోట్లతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నానని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీతో అందించి ఖమ్మాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు తోడ్పాటును వ్వాలని కోరారు. నగరంలోని 41వ డివిజన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం అభివృద్ధి కోసమే అహర్నిశలు పనిచేశానని అన్నారు. ఇకముందు కూడా అలాగే చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల కోరిక మేరకు ప్రతి గల్లీలోనూ సీసీ రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. గడచిన 65 ఏళ్లుగా ఖమ్మాన్ని పాలించిన నాయకులు కనీసం రూ.100 కోట్ల నిధులైనా తేలేదని విమర్శించారు. తాను మాత్రం రూ.3 వేల కోట్లతో ఖమ్మాన్ని తీర్చిదిద్దినట్లు చెప్పారు. అభివృద్ధిలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల నియోజకవర్గాల తరువాత ఖమ్మానిదే తరువాతి స్థానమని స్పష్టం చేశారు. అందుకని పార్టీలకు అతీతంగా ఇక్కడి ప్రజలు తనను ఆశీర్వదించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేసిన ప్రజలందరికీ తెలుసునని, వారంతా బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే నమ్ముకున్నారని అన్నారు. అజయ్ తెలుప నిర్ధారణ అయిందని, ఇంకా అత్యధిక మెజార్టీ సాధించాలని అన్నారు. అనంతరం పారా నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. పారా నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, వివిధ సంఘాల నాయకులు పునుకొల్లు నీరజ, కర్నాటి కృష్ణ, పారా శ్రీనివాస్, బచ్చు విజయ్‌కుమార్, కొప్పు నరేశ్‌కుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రామిశెట్టి రమేశ్, ఆర్‌వీఎస్ సాగర్, గౌతమ్‌బాబా పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**తెలంగాణలోనే కుల వృత్తులకు ప్రోత్సాహం**

**మంత్రి అజయ్‌కుమార్**

ఖమ్మం, అక్టోబర్ 6: తెలంగాణలోనే కుల వృత్తులకు ప్రోత్సాహం లభిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వెలుగులు నింపుతోందని, కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తోందని అన్నారు. ఖమ్మం నగరంలోని శుక్రవారం పర్యటించిన ఆయన.. భక్తరామదాసు కళాక్షేత్రంలో 300 మంది బీసీలు, వృత్తిదారులకు రూ.3 కోట్ల విలువైన రుణాల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. అంతరించి పోతున్న కులవృత్తులకు జీవం పోయాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం రుణం కాదని, గ్రాంట్ అని మంత్రి వివరించారు. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేని ఈ నిధులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమను అన్ని రకాలుగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పక్షాన వృత్తిదారులందరూ నిలవాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పునుకొల్లు నీరజ, ఫాతిమా, దోరేపల్లి శ్వేత, బచ్చు విజయ్‌కుమార్, జ్యోతి, పాలెపు విజయ వెంకటరమణ, మక్బూల్, బుర్రి వెంకట్‌కుమార్, గజ్జెల లక్ష్మి, దోన్వాన్ సరస్వతి, ముక్కాల కమల, పసుమర్తి రామ్మోహన్, పాకాలపాటి విజయనిర్మల, రావూరి కరుణ, బుడిగం శ్రీనివాస్, దాదే అమృతమ్మ, చిరుమామిళ్ల లక్ష్మి, దండా జ్యోతిరెడ్డి, ఆళ్ల నిరీశారెడ్డి,మండపు లక్ష్మి, దనాల రాధ, కూరాకుల వలరాజు, మోతారపు శ్రావణి, ప్రియాంక, గుత్తా రవి, మాదంశెట్టి హరిప్రసాద్, రామారావు, ప్రదీప్ పాల్గొన్నారు.

# సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు

**సీఎం కేసీఆర్ చొరవతో నియోజకవర్గాల్లోనూ నిర్మాణం**

**భవనాల శంకుస్థాపనలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



రెడ్డి కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి శంకుస్థాన చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు టౌన్, అక్టోబర్ 6: తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని సామాజిక వర్గాలకూ ఆత్మగౌరవ భవనాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అన్ని సామాజిక వర్గాలకూ ఆత్మగౌరవ భవనాలు ఉండాలనేదే సీఎం కేసీఆర్ ధ్యేయమని అన్నారు. మణుగూరులోని తోగ్గూడెం, గుట్టమల్లారం వద్ద రూ.1.50 కోట్లతో నిర్మించతలపెట్టిన రెడ్డి, మున్నూరుకాపు సంఘాల ఆత్మగౌరవ భవనాల పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. హైదరాబాద్ నగరంతోపాటు అన్ని నియోజకవర్గాల్లోనూ వివిధ సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు కేటాయించడం హర్షణీయమని అన్నారు. ఆయా సామాజిక వర్గాల ప్రజలు తమ సంఘ సమావేశాలు, శుభకార్యాలు జరుపుకునేందుకు ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వీటిని త్వరితగతిన నిర్మించి ఆయా సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. మణుగూరు, బూర్గంపహాడ్ జడ్పీటీసీలు పోశం నర్సింహారావు, కామిరెడ్డి శ్రీలత, ఎంపీపీ కారం విజయకుమారి, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వట్టం రాంబాబు, జావేద్‌పాషా, రెడ్డి, మున్నూరు కాపు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో బీఆర్ఎస్‌ది చెరగని ముద్ర

**దళితబంధు సంబురాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర**

తల్లాడ, అక్టోబర్ 6: అన్ని వర్గాలకూ అభివృద్ధి ఫలాలను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రైతు, దళితబాంధవుడిగా నిలిచారని అన్నారు. తల్లాడ మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. పలు గ్రామాల్లో ప్రజలు నిర్వహించిన దళితబంధు సంబురాల్లోనూ, సర్వేల్లోనూ పాల్గొన్నారు. రామానుజవరం గ్రామంలో సర్పంచ్, వైస్ ఎంపీపీ దంపతులు శీలం కోటారెడ్డి, శివపార్వతి వినూత్నంగా ముఖ్యమంత్రి కేసీఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య భారీ ఫ్లెక్సీలకు గ్రామస్తుల సమక్షంలో పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. అడిగిందే తడవుగా సత్తుపల్లి నియోజకవర్గానికి దళితబంధు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. పంటలు ఎండిపోతున్నాయంటూ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన.. సాగర్ ఎడమ కాలువకు సాగర్ జలాలు విడుదల చేయించి నియోజకవర్గంలోని రైతుల పంటలకు నీళ్లు అందించారని గుర్తుచేశారు. ప్రజలు ఆలోచించాలని, అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, తనను ఆశీర్వదించాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయ ప్రసాద్, దొడ్డా శ్రీనివాసరావు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, శీలం కోటారెడ్డి, శీలం శివపార్వతి, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరిరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సండ్రకు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలి

**అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**

**వారంటీ లేని కాంగ్రెస్ గ్యారెంటీ పెద్ద జోక్: ఎమ్మెల్సీ మధుసూదన్**



బీటీ డబుల్‌రోడ్, హైలెవల్ వంతెనకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 6: నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ఇక్కడి ప్రజలు అండగా నిలవాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. దశాబ్దాల కల నెరవేర్చిన ఆయనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అదే క్రమంలో ఆపద సమయంలో ఆదుకునేదెవరో, అవసరానికి వాడుకొని మోసం చేసేదెవరో ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. రూ.55 కోట్లతో పల్లెగూడెం – మంగళగూడెం మధ్య నిర్మించనున్న బీటీ డబుల్ రోడ్డుకు, తీర్థాల వద్ద ఆకేరువాగుపై నిర్మించనున్న హైలెవెల్ వంతెన పనులకు ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దశాబ్దాల కల నెరవేర్చిన ప్రజాప్రతినిధులకు ఆ ప్రాంత ప్రజలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. తీర్థాల సర్పంచ్ బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ.. డబుల్ రోడ్డు, హైలెవెల్ వంతెన లేకపోవడంతో దాదాపు ఆరు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎంతో గోసపడ్డారని గుర్తుచేశారు. ఈ సమస్యను తాను గమనించి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని, ఆయన వెంటనే రూ.55 కోట్లు మంజూరు చేశారని వివరించారు.

**కాంగ్రెస్ గ్యారెంటీ పెద్ద జోక్: ఎమ్మెల్సీ మధు**

కాంగ్రెస్ అంటేనే వారంటీ లేని పార్టీ అని, గడువు తీరిన పార్టీ అని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. అలాంటి పార్టీ గ్యారెంటీ హామీలిస్తుండడం పెద్ద జోక్ అని ఎద్దేవాచేశారు. ఇలాంటి హామీలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కందాళ లాంటి భూమిపుత్రుల ముందు కాంగ్రెస్ నాయకులాంటి దత్తపుత్రులు బలాదూర్ అవుతారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, యండపల్లి వరప్రసాద్, గూడ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేలకొండపల్లిలో ఎమ్మెల్యే పర్యటన**

నేలకొండపల్లి, అక్టోబర్ 6: సహకార సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సూచించారు. తద్వారా సొసైటీ మంచిగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. ముటాపురంలో రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన సొసైటీ కార్యాలయం, బ్యాంకు, మినీ గిడ్డంగిలను డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. తరువాత శంకరగిరితండా – ఆరెగూడెం మధ్య రూ.4 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు వజ్జా రమ్య, నంబూరి శాంత, దుర్గాబాయి, గండు సతీశ్, రాంబాయి, దండా పుల్లయ్య, బాలాజీ, నెల్లూరి లీలాప్రసాదు, ఉన్నం బ్రహ్మయ్య, ఇంటూరి శేఖర్, బాగం హేమంతరావు, కోటి సైదారెడ్డి, శాఖమూరి సతీశ్, వీరబాబు, విజయకుమారి, విజయ్ చంద్ర, వజ్జా శ్రీనివాసరావు, అనగాని నరసింహారావు, బెల్లం పుల్లయ్య, అవినేని శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలోనే గ్రామీణ క్రీడలకు గుర్తింపు

**వైరా ఎమ్మెల్యే రాములునాయక్**

వైరా టౌన్, అక్టోబర్ 6: స్వరాష్ట్రంలోనే గ్రామీణ క్రీడలకు గుర్తింపు లభిస్తోందని వైరా ఎమ్మెల్యే రాములునాయక్ పేర్కొన్నారు. ఇందుకోసం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు, పట్టణాల్లో స్టేడియాలు నిర్మిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. క్రీడాకారులు కూడా వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైరాలో శుక్రవారం పర్యటించిన ఆయన.. స్థానిక ఇండోర్ స్టేడియంలో లాన్ టెన్నిస్ కోర్టు, క్రీడా ప్రాంగణం, టెన్నిస్ కోర్టు, వాలీబాల్ కోర్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు ఈ ఈ అవకాశాలను వినియోగించుకొని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. 8, 10 ఏళ్ల నుంచే విద్యార్థులకు అథ్లెటిక్స్‌లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. తద్వారా వారు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ముళ్లపాటి సీతారాములు, వేల్పుల పావని, నంబూరి కనకదుర్గ, కట్టా కృష్ణార్జున్‌రావు, కేవీ శ్రీనివాస్, పితాని వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



లాన్ టెన్నిస్ కోర్టు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, కలెక్టర్ వీపీ గౌతమ్